నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
06.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
8 నవంబర్ 2023
పేజీలు 8

## సీజేఐకి హార్వర్డ్ పురస్కారం

భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ డీవై చంద్రచూడ్‌కు 'అవార్డ్ ఫర్ గ్లోబల్ లీడర్‌షిప్'ను హార్వర్డ్ లా స్కూల్‌లోని సెంటర్ ఆన్ ది లీగల్ ప్రొఫెషన్ అక్టోబర్ 21న ప్రదానం చేసింది. ఆయన ఈ అవార్డుకు జనవరిలో ఎంపికయ్యారు. ఆయన హార్వర్డ్ లా స్కూల్‌లో 1982 నుంచి 83 వరకు మాస్టర్ ఆఫ్ లాస్ (ఎల్ఎల్ఎం), 1983 నుంచి 86 వరకు డాక్టర్ ఆఫ్ జ్యూరిడికల్ సైన్స్ (ఎస్‌జేడీ) చదివారు.



4వ పేజీ తరువాయి...

## ఆర్థికవేత్తల సూచనలు

- ఈ పరిస్థితుల్లో దేశంలో ఉత్పాదకత పెరిగి రాబోయే రోజుల్లో దేశం ఆర్థికంగా పురోగమించాలంటే చేపట్టాల్సిన చర్యలపై సామాజిక ఆర్థికవేత్తలు కనీస సూచనలు చేస్తున్నారు. అవి..

1) శ్రామిక శక్తిలో పని పట్ల ఉత్సాహం, నిబద్ధత పెరగాలంటే వారికి చక్కటి పని పరిస్థితులతో పాటు యాజమాన్యంలో భాగస్వామ్యం అవసరం. భారత రాజ్యాంగ ఆదేశిక సూత్రాల్లో సైతం ఇది అభిలషించబడింది. విదేశాల్లో ఈఎస్‌వోపీ (Employee Stock Ownership Plan) విధానంలో పరిశ్రమల్లో పని చేసే ఉద్యోగులకు వారి స్థాయి, సర్వీస్ కాలం ప్రాతిపదికన కంపెనీ షేర్ల పంపిణీ ఉంటుంది. ఇది వారిలో ఒక నిబద్ధత, సంస్థ తమది అనే భావనను పెంచి, సంస్థకు లాభాలు తెచ్చినప్పుడు తమకూ లాభం చేకూరుతుంది. కాబట్టి ఈ ఉత్పాదకత పెంచడంపై శ్రద్ధ పెడతారు.

2. ఉద్యోగుల్లో ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానం పెంచడం, పనిలో నైపుణ్యాలు పెంచడం, తగిన విశ్రాంతి, మానసికోత్సాహం వంటి విషయాలు ఉత్పాదనపై ప్రభావం చూపుతాయి. 'గూగుల్ వంటి సంస్థలు తమ కార్యాలయాల్లో వ్యాయామం, ఆటలు, ఉచిత ఆహారం, పిల్లల సంరక్షణ, విశ్రాంతి సౌకర్యాలు కల్పించడం వల్ల అతి తక్కువ పని గంటలతో అత్యధిక ఉత్పాదకతను సాధిస్తున్నాయి. అంతేకాక ఉద్యోగులు కార్యాలయాల్లో ఎక్కువ సమయం గడపటానికి ఇష్టపడుతున్నారు.

3) భారతదేశంలో అసంఘటిత రంగంలో అత్యధిక మంది పని చేస్తున్నారు. కనీస సౌకర్యాలు, జీవన భద్రత లేని ఈ రంగాన్ని చట్టపర సంరక్షణల ద్వారా క్రమబద్ధపరిచనప్పుడే అత్యధిక శ్రామిక శక్తికి సంబంధించిన ఉత్పాదకతను ప్రభావితం చేయగలం.

4) స్త్రీలను గృహ కార్యకలాపాలకే పరిమితం చేసే సామాజిక అవరోధాల వల్ల భారతదేశంలో సగానికి పైగా శ్రామిక శక్తి ఆర్థిక కార్యకలాపాల్లో పాలుపంచుకోవడం లేదు. ఉత్పత్తిని పెంచాలంటే శ్రామిక శక్తిలో మహిళా భాగస్వామ్య శాతం పెరగాలి. దానికి విద్య, శిక్షణ, ఉపాధి అవకాశాల పరంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

5) జనాభా డివిడెంట్‌ను భారీ స్థాయిలో కలిగి ఉన్న ఈ సమయంలో దాన్ని సంపూర్ణంగా వినియోగించమని దేశ ఉత్పాదకతను పెంచడానికి కుటీర, చిన్న, మధ్య స్థాయి శ్రమసాంద్ర పరిశ్రమలతో పాటు నవకల్పనలకు, అంకుర పరిశ్రమలకు మరిన్ని ప్రోత్సాహకాలు అందించాలి. గిగ్ వ్యవస్థను వ్యవస్థీకృతం చేయాలి.

6. ప్రజల శారీరక, మానసిక ఆరోగ్య పెంపు, వ్యాయామ సౌకర్యాలు, మానసిక ఉల్లాస కార్యక్రమాలు, నాణ్యమైన మౌలిక సదుపాయాల పెంపు ప్రజల జీవనాన్ని సౌకర్యవంతం చేయడం వంటి చర్యలు ప్రభుత్వం చేపట్టినప్పుడు అగ్ర రాజ్యాల్లో వలే భారత దేశంలో కూడా నాణ్యమైన శ్రామిక శక్తి అందుబాటులోకి వస్తుంది. ఉత్పాదకతను ప్రభావితం చేస్తుంది.

- అయితే నారాయణ మూర్తి తదితర కార్పొరేట్ దిగ్గజాలు చెబుతున్నట్లుగా పని పట్ల నేటి యువత అంకితభావాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉంది. వారి వాదనలను తేలికగా కొట్టిపారేయలేం. ముఖ్యంగా వివాహం, సంతానం జన్మించే ముందు వరకు యువతకు నిజానికి చాలా సమయం అందుబాటులో ఉంటుంది. అదేవిధంగా ఇతరులకు కూడా నేటి సాంకేతిక యుగంలో పనులన్నీ చాలా సులువు, వేగవంతం అయిపోయాయి. కానీ యువతతో సహా చాలా మందికి లభిస్తున్న అదనపు సమయాన్ని సోషల్ మీడియా, పబ్ కల్చర్ ఇతరత్రా వినోద కార్యక్రమాలకు వెచ్చిస్తూ పాశ్చాత్య వినోదాల ప్రభావంలో పడుతున్నారు. కానీ వారి పని సంస్కృతిని వంట బట్టించుకోవడం లేదు.
- దేశంలో అత్యంత విలువైన మానవ వనరులు ఈ విధంగా నిర్వీర్యం అయిపోతున్నాయి.
- అదేవిధంగా అనారోగ్యకర ఆహార అలవాట్లు-జీవన శైలి, వ్యాయామం లేకపోవడం వంటి కారణాలతో హార్మోన్ల అసమతుల్యత, మానసిక కుంగుబాటు, ఒత్తిడి ఇతరత్రా రోగాల బారినపడటం కూడా చూస్తున్నాం.
- మరోవైపు కెరీర్ రేసులో తలమునకలై వ్యక్తిగత జీవితాన్ని మరిచిపోవడం, కుటుంబ కలహాలు, ఆత్మహత్యలు వంటి అనేక విపరీత పరిణామాలు సైతం పని పరిస్థితుల పరంగా వినిపిస్తున్నాయి.
- ఈ అవలక్షణాలను నిరోధించడానికి వర్క్ లైఫ్ బ్యాలెన్స్, ఆరోగ్యకర జీవనం గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, పరిశ్రమల భాగస్వామ్యంతో ఈ అవగాహన పెంపొందించాలి. పాఠ్యపుస్తకాల్లో సైతం ఈ అంశాన్ని లైఫ్ స్కిల్స్ అంశంగా బోధించాలి.
- అదే విధంగా సంపద పంపిణీ అట్టడుగు వర్గాలకు చేరడానికి, కార్మికులకు యాజమాన్యంలో భాగస్వామ్యపరంగానూ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.
- 'దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్. తిండి గలిగితే కండ కలదోయ్, కండ కలవాడే మనిషోయ్. ఈసురోమని మనుషులుంటే దేశమేగతి బాగుపడునోయ్' అని దేశాభివృద్ధికి, శ్రామిక శక్తి పటిష్టతకు తరాల నాడు మార్గనిర్దేశనం చేసిన గురజాడ వాక్యాలు నేటికీ ప్రజలకు, ప్రభుత్వాలకు శిరోధార్యం.

5వ పేజీ తరువాయి...

- Unlike CLAT, which has paragraphs, in AILET, it has one-liner statements. To score high in this section, students have to be aware of important news in the year. A wide range of National and International topics were asked previously. Questions on Sports, Awards, Books, Culture, Science and Technology, Important events, Important days etc can be asked.
- Solve quickly and answer as many as you can. The more you score, the better. At Least 20 + marks should be targeted from this section.
- Overall In 2022, students who scored above 95+ had high chances of securing a seat in the first allotment. In 2023, students who scored above 73+ had good chances of getting on the first list. So, be calm and composed, manage your time correctly and solve every single question that you can solve.

**Check for exam details**
https://nationallawuniversitydelhi.in/ballb/exam-details.html

The paper of AILET is available in the links https://2023.nationallawuniversitydelhi.in/documents/last_year_question_papers/Master-Question-Booklet-B.A.LL.B.(Hons.)

**AILET All India Merit List**

| Sno | 2022 | 2023 | A.I Rank |
|---|---|---|---|
| 1 | 107.5 | 92 | 1 |
| 2 | 95.75 | 77 | 25 |
| 3 | 92 | 73.5 | 50 |
| 4 | 89 | 71.5 | 75 |
| 5 | 86.25 | 69 | 100 |

# Scholarships

**Scholarship Name : AICTE Pragati Scholarship for Girls 2023-24**

**Description**: AICTE Pragati Scholarship for Girls 2023-24 is a government scholarship scheme implemented by the All India Council for Technical Education (AICTE). The scheme aims to provide financial assistance to meritorious female students from economically weaker sections of society to pursue technical education.

**Eligibility:** Open for female applicants who have taken admission in full-time first-year diploma or degree programs in approved AICTE institutions. Candidates must have a family income of less than ₹ 8,00,000 per annum.

**Prizes & Rewards:** Up to ₹ 50,000 per annum for every year of study

**Last Date to Apply:** 31-12-2023

**Application mode:** Online applications only

**Short Url:** www.b4s.in/namasthe/SSGC4

**Scholarship Name : The Tata Capital Pankh Scholarship Programme**

**Description**: An initiative of Tata Capital Limited aimed at providing financial support to students belonging to economically weaker sections of the society to help them fulfil their academic dreams.


**Eligibility:** Indian students who are currently studying in Classes 11, 12 general graduation (B.Com., B.Sc., B.A., etc.), diploma and polytechnic courses at recognized institutions are eligible. Applicants must have scored at least 60% marks in the preceding class. The annual family income of the applicants from all sources must be less than or equal to INR 2.5 lakh.

**Prizes & Rewards:** Up to 80% of tuition fees or an amount ranging from INR 10,000 to INR 12,000 (whichever is less)

**Last Date to Apply:** 15-11-2023

**Application mode:** Online applications only

**Short Url:** www.b4s.in/namasthe/TCPS23




**Scholarship Name : HDFC Bank Parivartan's ECSS Programme 2023-24**

**Description**: HDFC Bank invites applications from students studying in Class 1 to postgraduation level. The scholarship supports meritorious and needy students belonging to underprivileged sections of society.

**Eligibility:** The scholarship is open for Indian nationals only. The students must be studying in Class 1 to 12, diploma, ITI, polytechnic, undergraduate or postgraduate (including general and professional) courses. The applicants must have passed their previous qualifying examination with at least 55% marks and their annual family income must be less than or equal to INR 2.5 Lakh. Preference will be given to those applicants who are facing personal or family crises that have occurred during the past three years due to which they are unable to continue bearing the cost of education and are at risk of dropping out.

**Prizes & Rewards:** Up to INR 75,000

**Last Date to Apply:** 31-12-2023

**Application mode:** Online applications only

**Short Url:** www.b4s.in/namasthe/HDFC44